తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు | ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి | మహబూబాబాద్ | నిర్మల్ | మంచిర్యాల | కొమురం భీం ఆసిఫాబాద్
శుక్రవారం
21 ఫిబ్రవరి 2025
పేజీలు : 08



## గోదావరి, పెన్‌గంగ గలగలలు

- ఆగిన ఇసుక అక్రమ తవ్వకాలు
- కళ కళ లాడుతున్న వాగులు వంకలు

**అదిలాబాద్ ప్రతినిధి (జనంసాక్షి):** హమ్మయ్య ఎట్టకేలకు అదిలాబాద్ జిల్లాలో గంగమ్మ,,గోదావరి నదులు ప్రశాంతంగా ఉండి నీళ్ళు గల గల మని ప్రవహిస్తున్నాయి. గత కొన్ని సంవత్సరాలనుంచీ ఇసుక తవ్వకాల అక్రమార్కులు అక్రమంగా పెన్ గంగా, గోదావరి నదుల నుంచి ఇసుకను యదేచ్ఛగా తోడేస్తుండడంతో మహా నదులు పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి నీరు నిలువ లేకుండా పోతుంది. దీంతో గల గల పారె గంగమ్మ చిన్న బోతు కనిపిస్తుంది. ఇక నుండి నదుల నుంచి ఎవరైనా సరే అక్రమంగా ఇసుక తవ్వకాలు చేపట్టి తరలిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని. సర్కారు స్వయంగా ఆదేశాలు జారీ చేయడంతో ఇసుక తవ్వకాలు తాత్కాలికంగా ఆగిపోయాయి. దీంతో అదిలాబాద్ జిల్లాలో ప్రవహిస్తున్న మిగతా 2లో..

# సిసి కెమెరాల ముసుగులో గంజాయి రవాణా

- ముఠా గుట్టు రట్టు చేసిన మంచిర్యాల పోలీసులు
- 11లక్షల 75 వేల విలువ గల 23.5 కిలోల గంజాయి పట్టివేత
- 22 మంది పైన కేసు నమోదు
- 11 మంది నిందితుల అరెస్ట్... పరారీలో మరో 11 మంది నిందితులు



**మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 20 (జనంసాక్షి) :** మంచిర్యాల జిల్లా కేంద్రంలోని పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో మంచిర్యాల ఏసీపీ ఆధ్వర్యంలో గుట్టుగా సాగుతున్న గంజాయి వ్యాపారాన్ని నిర్వహిస్తున్న 11 మందిని అరెస్ట్ చేశామని రామగుండం సిపి శ్రీనివాస్ తెలిపారు. గురువారం నాడు రామగుండంలోని కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మంచిర్యాల పట్టణంలో గంజాయి గంజాయి ముఠా సభ్యుల వివరాలను వెల్లడించారు. మంచిర్యాల పట్టణంలోని ఐబీ చౌరస్తా సమీపంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కాంప్లెక్స్ కింద గల సెల్లార్ లో బుధవారం నాడు సోమ ప్రవీణ్ కుమార్ అనే వ్యక్తికి చెందిన వై ఇన్ఫో సొల్యూషన్స్ సీసీ కెమెరాల షాప్ గోదాం నందు చట్ట వ్యతిరేకంగా నిల్వ ఉంచిన 11లక్షల 75 వేల విలువ గల 23.5 కిలోల గంజాయిని పట్టుకున్నట్లు తెలిపారు. మంచిర్యాల పోలీసులు సోమ ప్రవీణ్ కుమార్ కు చెందిన వై ఇన్ఫో సొల్యూషన్ సిసి కెమెరా ల షాప్ గోదాం దగ్గరికి వెళ్లగా అక్కడ అనుమానాస్పదంగా ఉన్న కొంతమంది మంది వ్యక్తులను అదుపులోకి తీసుకోని విచారించి అక్కడి పరిసరాలను తనిఖీ చేయగా, షాప్ కాటన్ బాక్స్ లలో ప్యాక్ చేయబడిన గంజాయి కనిపించిందని పేర్కొన్నారు. గంజాయి వ్యాపారంలో భాగస్వాములైన 22 మందిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అక్కడ ఉన్న11 మందిని అదుపులోకి తీసుకోని పోలీస్ స్టేషన్ తరలించి వారిపై కేసు నమోదు చేసి ఈరోజు రిమాండ్ కు పంపడం జరిగిందని తెలిపారు. మరో 11 మంది పరారీలో ఉన్నట్లు పేర్కొన్నారు. పట్టుబడిన నిందితుల వివరాలు. మంచిర్యాల రాజీవ్ నగర్‌కి చెందిన మిగతా 2లో..

# మహిళల ఆర్థిక అభివృద్ధికి నైపుణ్య శిక్షణాభివృద్ధి కేంద్రం ఏర్పాటు

- హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య



**వరంగల్ బ్యూరో, ఫిబ్రవరి 20 (జనం సాక్షి) :** హనుమకొండ జిల్లా దామెర మండలం ల్యాదెల్లలోని సాగునీటి పారుదల శాఖకు సంబంధించిన పాత భవనాలు ఖాళీగా ఉండటంతో అందులో మహిళలు ఆర్థిక అభివృద్ధిని సాధించేందుకు నైపుణ్యాభివృద్ధి శిక్షణాభివృద్ధి కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య అన్నారు.గురువారం ల్యాదెల్ల గ్రామంలోని సాగునీటి పారుదల శాఖ సంబంధించిన భవనాలను వివిధ శాఖల అధికారులతో కలిసి వాటిని పరిశీలించారు. ఈ సందర్భంగా మహిళా సంఘాల సభ్యులతో కలెక్టర్ అధికారులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ మహిళా సంఘాల సభ్యులకు ఆసక్తి ఉన్న రంగాలలో పరిశ్రమలను ఏర్పాటు చేయడంతో పాటు వారికి నైపుణ్యాభివృద్ధిని సాధించే విధంగా నైపుణ్యాభివృద్ధికి శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రం ఏర్పాటుకు ఇరిగేషన్ కు చెందిన పాత భవనాలకు మరమ్మతు పనులతో పాటు తాగునీరు, పారిశుద్ధ్య నిర్వహణ, టాయిలెట్స్, విద్యుత్తు, లైటింగ్, పెయింటింగ్, తదితర పనులు పూర్తి చేసినట్లయితే నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రం తో పాటు చిన్న తరహా ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేయవచ్చునని పేర్కొన్నారు. మండలంలోని స్వయం సహాయక సంఘాలకు కావాల్సిన శిక్షణ, వనరులను సమకూర్చేందుకు పరిశీలించినట్లు తెలిపారు. వి- హబ్ , పరిశ్రమలు, ఐటి శాఖలతో ఒప్పందం చేసుకుని ఈ కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రంతో పాటు చిన్న తరహా ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేయడంపై చర్చించనున్నట్లు చెప్పారు. ఈ కేంద్రాన్ని ప్రారంభించేందుకు అన్ని అవకాశాలను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. సంబంధిత శాఖలు నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలను తయారు చేయాలని అన్నారు. ఈ సందర్భంగా మీడియాతో కలెక్టర్ మాట్లాడుతూ జనపనార ( జ్యూట్) సంచుల తయారీ, ఇతర జ్యూట్ ఉత్పత్తులను మహిళా సంఘాల ఆధ్వర్యంలో చేపట్టేందుకు, మహిళలకు మిషన్, కంప్యూటర్ ఎంబ్రాయిడరీ, బ్రాండింగ్, ఫుడ్ ప్రాసెసింగ్, కుట్లు అల్లికలు, మగ్గం, రెడీమేడ్ దుస్తుల తయారీ, కంప్యూటర్, తదితర అంశాలలో శిక్షణను ఇచ్చేందుకు ఈ శిక్షణ కేంద్రాన్ని అందుబాటులోకి తీసుకురానున్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీవో మేన శ్రీను, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నవీన్ కుమార్, పరకాల ఆర్డీవో డాక్టర్ నారాయణ, తహసీల్దార్ జ్యోతి వరలక్ష్మీదేవి, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రిజర్వ్ ఫారెస్ట్‌లో ఎర్రమట్టి అక్రమ దందా!

- పట్టించుకోని ఫారెస్ట్ అధికారులు
- నర్సరీల ఏర్పాటు పేరిట ఎర్రమట్టి పక్కదారి !



**కాటారం, ఫిబ్రవరి 20 (జనం సాక్షి):** రిజర్వు ఫారెస్ట్ లో ఎర్రమట్టి అక్రమ తవ్వకాలు యదేచ్ఛగా కొనసాగుతున్నాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మహాదేవపూర్ జాతీయ రహదారి 353 (సి) ని ఆనుకొని రోడ్డు ప్రక్కన ఎర్రమట్టి తవ్వకాలు ఇష్టరాజ్యంగా కొనసాగుతున్నాయి. రిజర్వ్ ఫారెస్ట్ లో ఎర్రమట్టి, సహజ వనరులు, కలప సేకరించడం, తరలించడం అటవీ శాఖ చట్టాల ప్రకారం తీవ్రమైన నేరాలుగా పరిగణిస్తారు. ఈ నేపథ్యంలో కాటారం అటవీ శాఖ రేంజి పరిధిలో కాటారం, మహాదేవపూర్ మార్గమధ్యలో నస్తురుపల్లి సమీపంలో గల రిజర్వ్ ఫారెస్ట్ లో గురువారం ఎర్రమట్టి తవ్వకాలు కొనసాగాయి. పట్టా దారు, కౌలు దారు రైతుల భూములతో పాటు అటవీ శాఖ రిజర్వ్ ప్రాంతంలో సైతం ఎర్ర మట్టి తవ్వకాలు చేపట్టడానికి ముందస్తు అనుమతి తీసుకోవలసిన అవసరం ఉన్నప్పటికీ, సంబంధిత వ్యక్తులు ఎలాంటి అనుమతులు లేకుండా, అడ్డు అదుపు లేకుండా ట్రాక్టర్ల ద్వారా ఎర్రమట్టిని యదేచ్ఛగా అక్రమంగా తరలిస్తున్నారు. రిజర్వ్ ఫారెస్ట్ లో సంబంధిత అటవీశాఖ అధికారులు సైతం ఎర్రమట్టి తవ్వకాలకు అధికారికంగా అనుమతులు ఇవ్వడానికి అధికారాలు లేవనేది సంబంధిత శాఖ అధికారులు తెలియజేస్తున్నారు. సూచనప్రాయంగా కొన్ని గ్రామపంచాయతీల కార్యదర్శులు నర్సరీల ఏర్పాటుకు ఎర్రమట్టి కావాలని అడగడం ఆనవాయితీగా కొనసాగుతోంది. ఈ పరిస్థితుల్లో నర్సరీల ఏర్పాటు పేరిట ఎర్రమట్టిని కొంతమంది పంచాయతీ కార్యదర్శులు అటవీశాఖ అధికారులను అడిగి, సదరు ఎర్రమట్టిని పక్కదారి పట్టించి అక్రమ సంపాదనకు అలవాటు పడుతున్నారని పలువురు పేర్కొంటున్నారు. ఇదే నేపథ్యంలో గురువారం నర్సరీల ఏర్పాటుకు ఎర్రమట్టి తరలింపు జరిగిందని అటవీశాఖ సిబ్బంది సెలవిస్తున్నారు. కాగా వాస్తవానికి నర్సరీల ఏర్పాటు ఏ గ్రామ పంచాయతీలో కూడా లేకపోవడం గమనార్హం. కొంతమంది పంచాయతీ కార్యదర్శులు నర్సరీల ఏర్పాటుకు అటవీ ప్రాంతంలోని ఎర్రమట్టిని తవ్వకాలు జరిపి ట్రాక్టర్ల ద్వారా కొంతమంది బడా భూస్వాములకు, బడా బాబులకు లోపాయికారి ఒప్పందాలతో అక్రమార్జనకు పాల్పడుతున్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నర్సరీల ఏర్పాటుకు ఒకటి రెండు ట్రాక్టర్లు అని చెప్పి పదుల సంఖ్యలో అక్రమ రవాణాకు తెరలేపుతున్నారు. ఇదేంటని అటవీ శాఖ అధికారి మిగతా 2లో..

# వేసవిలో తాగునీటి సరఫరా ఇబ్బందులు రాకుండా చర్యలు

● **జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**ములుగు ప్రతినిధి, ఫిబ్రవరి 20 (జనంసాక్షి):** జిల్లాలో రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశము మందిరం లో జిల్లా వ్యాప్తంగా రానున్న వేసవిలో నీటి ఎద్దడి సమస్యను ఎదుర్కొనేందుకు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మండలం వారిగా మండలం లో ఎన్ని పైప్ లైన్ లు ఉన్నాయి, పని చేస్తున్నాయా, ఏమైనా సమస్యలున్నయా పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లో రానున్న వేసవి కాలాన్ని ద్రుష్టి లో ఉంచుకొని నీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలని, వేసవి కాలంలో ప్రజలకు తాగునీటి కొరత లేకుండా ప్రత్యేక కార్యాచరణను రూపొందించాలన్నారు. మిషన్ భగీరథ ద్వారా తాగునీటి సరఫరాను నిరంతరం కొనసాగించేందుకు చర్యలు తీసుకోవాలని,



మండలంలలో ఉండే పైపు లైన్లు, బోర్లు పని తీరును పరిశీలించి ఎక్కడైనా పైప్ లైన్ లు లీకేజీ ఉంటె వాటికీ మరమ్మతు పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రతి గ్రామంలో నీటి వనరుల స్థితిగతులను పర్యవేక్షించేందుకు స్థానిక అధికారులను బాధ్యతగల వ్యక్తులుగా నియమించాలని, తాగునీటి సరఫరాను మెరుగుపర్చేందుకు చేపడుతున్న పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయించాలన్నారు. ఎక్కడైనా నీటి సమస్య ఏర్పడితే గ్రామ పంచాయతీలకు చెందిన ట్యాంకర్ల ద్వారా నీటిని అందించేలా ఏర్పాట్లు చేయాలని, అవసరమైతే పక్క జీపీకి చెందిన ట్యాంకర్ ను కూడా వినియోగించుకోవాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఏ ఒక్క నివాస ప్రాంతంలోనూ తాగునీటి సరఫరాకు అంతరాయం తలెత్తకుండా అంకితభావంతో పని చేయాలని, నీటి సరఫరా వ్యవస్థను నిరంతరం పర్యవేక్షించాలని హితవు పలికారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఆర్ డబ్లూఎస్ ఎస్ఈ మల్లేశం, ఈఈ సుభాష్, డిపిఓ దేవ్ రాజ్, ఆర్ డబ్లూఎస్ డిఇ లు, ఎంపీడీవో లు, ఏంపిఓ లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

**విద్యార్థులకు నాణ్యమైన విద్య, భోజనం అందించాలి..**

విద్యార్థులకు నాణ్యమైన, విద్య భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆదేశించారు. వెంకటపూర్ మండలం రామంజాపూర్ లోని ప్రభుత్వ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలను గురువారం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటిస్తూ మెనూ ప్రకారం గా భోజనం నాణ్యతంగా, రుచికరంగా అందిస్తునారా, విద్య బోదిస్తున్న తీరును కలెక్టర్ వారిని అడిగి తెలుసుకున్నారు.

# సిసి కెమెరాల ముసుగులో గంజాయి రవాణా

ఇరుగురాళ్ల సతీష్ కుమార్ ,మంచిర్యాల సప్తగిరి కాలనీ చెందిన మహ్మద్ సమీర్, మంచిర్యాల అశోక్ రోడ్ కు చెందిన భీమ అనుదీప్ , ఒక మైనరు ,మంచిర్యాల తిలక్ నగర్ కు చెందిన మొహమ్మద్ అబ్దుల్ ఉబేద్ , కరీంనగర్ హౌసింగ్ బోర్డ్ కాలనీ కి చెందిన అర్జున్ బాబురావు చౌహాన్ , కరీంనగర్ కార్ఖానా గడ్డ కు చెందిన మహ్మద్ అజీజ్ , మంచిర్యాల రాజీవ్ నగర్ కు చెందిన జాడి రాఘవేంద్ర స్వామి ,సీసీసీ నస్పూర్‌కు చెందిన గూడూరు రాము,మంచిర్యాలకు చెందిన ఎస్కే అథాహుర్, ఎస్కే సమీర్ లను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. మరో 11 మంది పరారీలో ఉన్నట్లు తెలిపారు. పరారీలో ఉన్న నిందితుల వివరాలు సోమ ప్రవీణ్ , తగరపు రాజు ,తగరపు శృతి ,తగరపు వినయ్ ,రామాలయం రాకేష్ , శ్రీధర్ , మున్నీ ,వికలాంగుడు (చింటూ) ,అల్మేకర్ శ్యామ్ ,క్వార్టర్ సాయి ,సోహెల్ పరారీలో ఉన్నట్లు తెలిపారు. స్వాధీనం చేసుకున్న వాటి వివరాలు. 23.5 కిలోల గంజాయి ,11 ఫోన్లు, 5 బైక్‌లు , ఎలక్ట్రానిక్ వేయిగింగ్ యంత్రం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు . ఇట్టి ముఠా పైన ఎన్‌డీపీఎస్ యాక్ట్ ప్రకారం మంచిర్యాల ఎస్ హెచ్ ఓ (సిఐ) ప్రమోద్ కుమార్ కేసు నమోదు చేయడం జరిగిందిని 11మందిని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరుచనున్నట్లు సిపి తెలిపారు .ఇట్టి ముఠాను పట్టుకోవడంలో చాకచక్యం గావ్యవహరించి టాస్క్ ఫోర్స్ మంచిర్యాల పోలీసు సిబ్బందిని సిపి అబినందించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల ఏసీపీ ప్రకాష్ , ఏసీపీ టాస్క్ ఫోర్స్ శ్రీ మల్ల రెడ్డి , సీఐ లు ప్రమోద్ ఇన్స్పెక్టర్ మంచిర్యాల ,టాస్క్ ఫోర్స్ సీఐలులు రాజ్ కుమార్, రమేష్ , టాస్క్ ఫోర్స్ ఎస్ఐలు లచ్చన్న ఉపేందర్ ,కిరణ్ కుమార్ ఎస్ఐ మంచిర్యాల, సిబ్బంది పాల్గొన్నారు.

# గోదావరి, పెన్‌గంగ గలగలలు

పెన్ గంగా, గోదావరి మహా నదుల వద్ద అక్రమ ఇసుక తరలింపు దోపిడీకి అడ్డుకట్ట వేసినట్టు అయ్యింది. ఇసుక అక్రమంగా తరలించకుండ నదుల వద్ద పోలీసులు నిఘా పెట్టీ సర్కారు గట్టి గస్తీ నిర్వహిస్తుండడంతో గంగమ్మ తల్లి స్వేచ్ఛగా నదుల్లో నీళ్ళు గల గల మని పారుతూ మురిసిపోతుంది.

## గండ్ర వెంకటరమణారెడ్డిపై మంత్రి కోమటిరెడ్డి వ్యాఖ్యలకు ఖండన



**గణపురం, ఫిబ్రవరి 20 ( జనం సాక్షి):** భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పై మంత్రి కోమటిరెడ్డి వాక్యాలను ఖండిస్తున్నామని గణపురం మాజీ పిఎసిఎస్ ఛైర్మన్, గండ్ర యువసేన జిల్లా అద్యక్షులు పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి అన్నారు. భూపాలపల్లిలో బుధవారం జరిగిన రాజ లింగమూర్తి హత్య విషయంలో తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. హత్య విషయంలో రాజకీయం చేయడం మంచిది కాదని, హత్య కు భూ వివాదాలు కారణమని స్థానిక ప్రజలు, పోలిసులు చెప్పున్నప్పటికి , కావాలని కాంగ్రెస్ పార్టీకి చెందిన నేతలు మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు , మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు , మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పై అనవసర ఆరోపణలు చేయడం సరికాదని అన్నారు. మీ పార్టీలో అంతర్గత స్వేచతో కొట్లాడుకునే మీరు ప్రజలను పక్కదారి పట్టించేందుకు చిల్లర మాటలు మానేయాలని అన్నారు. మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పై నిరాధార ఆరోపణలు చేస్తే సహించేది లేదన్నారు. ఎవరి చరిత్ర ఏమిటో ప్రజలకు తెలుసని, ప్రభుత్వంలో ఉన్నది మీరే కదా దమ్ముంటే సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ చేపట్టి దోషులను శిక్షించాలని డిమాండ్ చేశారు... మీ అసమర్థ పాలనను కప్పిపుచ్చుకోవడానికి బి ఆర్ ఎస్ పై అసత్యపు ఆరోపణలు చేయడం సరికాదని అన్నారు.

# మత్తు పదార్థాల నియంత్రణపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి..**



**వరంగల్ ప్రతినిధి, ఫిబ్రవరి 20(జనం సాక్షి) :** జిల్లాలో మత్తు పదార్థాల నియంత్రణపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, దీనిపై అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు. గురువారం వరంగల్ జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిసిపి రవిందర్ లతో కలిసి మాదక ద్రవ్యాలు, డ్రగ్స్ నియంత్రణపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లో మత్తు పదార్థాల నియంత్రణ పై అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. జిల్లాలోని 16 పీఎం శ్రీ ప్రభుత్వ పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాల నిర్వహణకు ప్రణాళికలు రచించాలని, అవగాహన, చైతన్యం కల్పించడం వల్ల సమాజంలో మార్పును తీసుకు రావచ్చునని అన్నారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల్లో మత్తు పదార్థాల నియంత్రణకు చేపడుతున్న చర్యలు గురించి, ఇప్పటివరకు ఎన్ని కేసులు నమోదయ్యాయనే వివరాలను పోలీసు, ఎక్సైజ్, టిఎస్ న్యాబ్, అటవీ, జీఆర్పీ పోలీసులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వరంగల్ సెంట్రల్ జోన్ డిసిపి రవీందర్ మాట్లాడుతూ ప్రతి నెల నార్కోటిక్ కోఆర్డినేషన్ మీటింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మత్తు పదార్థాల నియంత్రణకు చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. మత్తు పదార్థాల కు సంబంధించిన సమాచారాన్ని డయల్ 100, సమీప పోలీస్ స్టేషన్ కు తెలపాలని కోరారు. ఈ సమావేశంలో డిఆర్ ఓ విజయలక్ష్మి, డీఎంహెచ్వో డాక్టర్ సాంబశివరావు, ఎక్సైజ్ సూపరింటెండెంట్ చందర్, ఎఫ్ ఆర్ ఓ సందీప్, నార్కోటిక్స్ డిఎస్పీ సైదులు, డ్రగ్స్ ఇన్స్పెక్టర్ అరవింద్ కుమార్, టీఎస్ న్యాబ్, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకంలో నిర్దేశిత లక్ష్యాన్ని పూర్తి చేయాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య**

**వరంగల్ ఈస్ట్, ఫిబ్రవరి 20 (జనం సాక్షి) :** జిల్లాలో ఉపాధి హామీ పథకానికి సంబంధించి నిర్దేశించిన వివిధ పనులను గడువులోగా త్వరితగతిన పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులపై ఎంపీడీవోలు, పంచాయతీరాజ్ ఈఈ, డీఈ, ఏఈలతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఉపాధి హామీ పథకానికి సంబంధించి ఇప్పటివరకు చేపట్టిన పనులు, వాటి పురోగతి, రానున్న మార్చినాటికి సంబంధించి ఉపాధి పనుల గురించిన వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ ప్రణాళిక ప్రకారం నిర్దేశిత పనులను పూర్తిచేయాలన్నారు. అవెన్యూ ప్లాంటేషన్ కోసం అనువైన స్థలాలను గుర్తించాలన్నారు. మొక్కలు పెంపకానికి సంబంధించి అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధి హామీలో వ్యవసాయ అనుబంధ పనులకు సంబంధించినవి పూర్తి చేయాలన్నారు. ఉపాధి హామీ పనులు, ఉపాధి కూలీలకు పని దినాల సంఖ్యను పూర్తిస్థాయిలో కల్పించడం, నిర్దేశిత లక్ష్యాన్ని మార్చి నాటికి పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పనులను పూర్తి చేసే విధంగా చూడాలన్నారు. పురోగతిలో ఉన్న పనులను త్వరగా పూర్తయ్యేటట్టు చూసుకోవాలన్నారు. వ్యవసాయ అనుబంధ పనులు పూర్తి చేయడంపై దృష్టి సారించాలన్నారు. డీఆర్డీవో మేన శ్రీను మాట్లాడుతూ జిల్లాలో ఉపాధి హామీ పని దినాల సంఖ్య నవంబర్ నుండి ఫిబ్రవరి వరకు రెండు లక్షల యాభైనాలుగు వేలుగా నిర్దేశిత లక్ష్యంగా ఉందని, మిగతా నిర్దేశిత లక్ష్యాన్ని మార్చినాటికి నిర్దేశిత లక్ష్యాన్ని పూర్తిచేయాలని ఎంపీడీవోలు, పంచాయతీరాజ్ అధికారులకు తెలియజేశారు. ప్రత్యేక ప్రణాళికతో వంద శాతం పనులను పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ డిఆర్డిఓ శ్రీనివాసరావు, పంచాయతీరాజ్ ఈఈ శంకరయ్య, డీఈ శ్రీనివాస్ రావు, ఎంపీడీవో లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రిజర్వ్ ఫారెస్ట్‌లో ఎర్రమట్టి అక్రమ దందా!

సురేందర్ ను విలేకరులు వివరణ కోరగా నర్సరీల ఏర్పాటుకు పంచాయితీ అధికారులు, సిబ్బంది అడగడంతో ఒకటి రెండు ట్రాక్టర్ల ఎర్రమట్టి తవ్వకాలకు సమ్మతించినట్లు పేర్కొన్నారు. పర్మిషన్ లేకుండా ఫారెస్ట్ లోని ఎర్ర మట్టి తవ్వకాలు చేపట్టడం, తరలించడం అటు పంచాయతీ అధికారులకు, కార్యదర్శులకు, ఇటు అటవీ శాఖ అధికారులకు అధికారాలు లేవని, ఏదో సర్దుబాటు చేసుకోవడం కోసం జరిగిన సంఘటన అని పేర్కొంటూ ఇరుశాఖల అధికారులు దిద్దుబాటు చర్యలు చేపట్టడం కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయని సమాచారం.

# యాదగిరి శేఖర్ రావు గెలుపే లక్ష్యంగా ట్రస్మా భీమదేవరపల్లి శాఖ..

**భీమదేవరపల్లి, ఫిబ్రవరి 20(జనం సాక్షి) :** తెలంగాణ రికగ్నైస్డ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (ట్రస్మా) రాష్ట్ర చీఫ్ అడ్వైజర్ యాదగిరి శేఖర్ రావు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో ఇండిపెండెన్స్ అభ్యర్థిగా పోటీలో ఉండడంతో, మండలంలోని కొత్తకొండ, ముస్తఫాపూర్, వీరభద్రనగర్, గొల్లపల్లి గ్రామాలలో భీమదేవరపల్లి ట్రస్మా ఆధ్వర్యంలో పట్టభద్రులను కలుస్తూ, కలవని వారికి ఫోను ద్వారా మాట్లాడి, వాట్సప్ లో యాదగిరి శేఖర్ రావు ఫోటోను పంపి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్మా మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాశిరెడ్డి ఆదిరెడ్డి, హనుమకొండ డివిజన్ కన్వీనర్స్ చెప్యాల గోపాల్ రెడ్డి, పెగడపల్లి రమేష్, భీమదేవరపల్లి మండల ఎమ్మెల్సీ ఇన్చార్జికో కన్వీనర్ అచ్చ అశోక్ పాల్గొని ఓటర్లను కోరుతూ శేఖర్ రావు గెలుపే లక్ష్యంగా ముందుకు సాగారు.



# తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డును వెంటనే ఏర్పాటు చేయాలి



**శాయంపేట, ఫిబ్రవరి 20 (జనంసాక్షి):** శాయంపేట మండల కేంద్రంలో ఉన్న తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులు అంతా కలిసి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి , ఉమ్మడి వరంగల్ జిల్లా కోకన్వీనర్ పొడిశెట్టి గణేష్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు ,ప్రతి ఉద్యమకారుడికి 250 గజాల ఇంటి స్థలం మరియు ఇల్లు, ప్రతినెల 25 వేల రూపాయల గౌరవ వేతనం, ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు వెంటనే అమలు చేయాలని కోరుతూ, పోస్ట్ కార్డుల ద్వారా లెటర్ రాసి పోస్ట్ చేయడమైనది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో టియుఎఫ్ మండల అధ్యక్షుడు ఇమ్మడిశెట్టి రవీందర్, మండల గౌరవ అధ్యక్షులు బలిజ నరసింహారాములు, ప్రధాన కార్యదర్శి చల్లా శ్రీనివాసరెడ్డి, టియుఎఫ్ హనుమకొండ జిల్లా ఉపధ్యక్షులు పల్లె బోయిన సారయ్య, గిద్ద మారి సురేష్ ,టి యు ఎఫ్ యూత్ జిల్లా అధ్యక్షుడు కొమ్ముల శివ ,ఎండి రఫీ, ఎండి రాజు మహమ్మద్, నరహరిశెట్టి రామకృష్ణ, గజ్జి శంకర్, మండల కోశాధికారి కానుగుల నాగరాజు, చిట్టె రమేష్ ,బాసాని సాంబమూర్తి, డేవిడ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి పెళ్లికి పెద్ద కొడుకుల : కోడూరు శివకుమార్ గౌడ



**బచ్చన్నపేట, ఫిబ్రవరి 21 (జనంసాక్షి):** బచ్చన్నపేట మండలం కొన్నే గ్రామంలో పేదింటిలో ఏ ఆడపడుచుకు పెళ్లయిన ఇంటికి పెద్ద కొడుకు లాగా ఆర్థిక సాయం చేసి ఆదుకుంటాడు గ్రామ ఆపద్బాంధవుడు కోడూరు శివకుమార్ గౌడు. సేవలో భాగంగా గ్రామానికి చెందిన పసుల భాస్కర్ బాలమణి దంపతుల కూతురు శృతి రమేష్ వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించి పెళ్లి కానుకగా 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించాడు. పేదింటి పెళ్లికి ఆర్థిక సాయం అందించినందుకు పసుల భాస్కర్ వాళ్ళ కుటుంబ సభ్యులు శివకుమార్ గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇటికాల అభినయ్. ఏంటే శ్రీనివాస్. పారు పల్లి రాములు. యాట రాజేందర్. పసుల బిక్షపతి. రవి. పరశురాములు. సాయి. కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి సుందర్ రాజ్ యాదవ్‌ను గెలిపించాలి

- బిసి సంక్షేమ సంఘం నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్



**చెన్నారావుపేట, ఫిబ్రవరి20 (జనంసాక్షి):** వరంగల్, నల్గొండ, ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం చెన్నారావుపేట మండలంలోని వివిధ పాఠశాలల్లో ప్రచారాన్ని నిర్వహించారు. బిసి సంక్షేమ సంఘం చెన్నారావుపేట మండల మహిళా అధ్యక్షురాలు బండి విజయ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని సిద్ధార్థ హైస్కూల్ ఆవరణలో ఎమ్మెల్సీ అభ్యర్థి సుందర్ రాజ్ యాదవ్ కరపత్రాలను ఉపాధ్యాయుల సమక్షంలో బిసి సంక్షేమ సంఘం నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ పాల్గొని ఆవిష్కరించారు. అనంతరం డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ చెన్నారావుపేట మండలంలోని పలు పాఠశాలలకు వెళ్లి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు ఉన్న ఉపాధ్యాయులను కలిసి ఉపాధ్యాయ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న సుందర్ రాజ్ యాదవ్ కు మీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శి, చెన్నారావుపేట మండల ఇంచార్జ్ చెన్నూరి రవి ముదిరాజ్, నియోజకవర్గ నాయకులు మరుపల వీరస్వామి, మండల అధ్యక్షురాలు బండి విజయ, చెన్నారావుపేట గ్రామ మహిళా అధ్యక్షురాలు ముంజ లక్ష్మి, సిహెచ్. రంజిత్ ముదిరాజ్, కొడకండ్ల శ్యామ్, అనిల్, ప్రశాంత్, కృష్ణ మోహన్, మేడి రమేష్, ఆరె శిరీష, గోపు రమాదేవి, పద్మ, సృజన, కవిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గాయపడ్డ బాలికకు ఆర్థిక సహాయం

- అందించిన మరిపెడ యాదవ సంఘం



**మరిపెడ, ఫిబ్రవరి 20 (జనంసాక్షి) :** మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో గత కొద్ది రోజుల క్రితం మేడిద పల్లి నుండి మరిపెడకు ఆటోలో వస్తున్న సమయంలో లారీ ఎదురుగా వచ్చి ఆటోని ఢీకొనడంతో మరిపెడ బంగ్లా సెయింట్ అగస్టీన్ స్కూల్ ఏడవ తరగతి చదువుతున్న విద్యార్థిని వలక సమంత యాదవ్‌కు తీవ్ర గాయాలు కావడంతో హైదరాబాద్ ప్రైవేట్ హాస్పిటల్‌కి తరలించారు...ఆర్థికంగా వెనుకబడి ఉన్న కుటుంబానికి హాస్పిటల్ ఖర్చులతో మరింత భారం ఎక్కువైంది ఈ సంఘటన తెలుసుకున్న మరిపెడ మండల యాదవులు మరిపెడ మండల యాదవ సంఘం నుండి స్పందించి యాదవ సంఘం తరఫున చిన్నారి హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం గురువారం 12500 రూపాయలను ఆర్థిక సహాయం అందించడం జరిగింది.. ఇంకా మనసున్న దాతలు ఎవరైనా ముందుకొచ్చి తమకు తోచిన సహాయం చేయగలరని ఆ చిన్నారి తల్లిదండ్రులు వేడుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం సభ్యులు రేఖ అశోక్ యాదవ్, రేఖ రమేష్ యాదవ్, కలంచెర్ల వెంకన్న యాదవ్, ఉడుగుల రాజు యాదవ్, మారబోయిన రమేష్ కాట్రాజ్ యాదవ్, మట్టిపల్లి సతీష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# పోలాలో దొంగలు ఆందోళనలో రైతులు

**బోథ్, ఫిబ్రవరి 20(జనంసాక్షి) :** పొలాల్లో దొంగలు పడి వ్యవసాయ మోటార్ల చోరీకి పాల్పడుతూ అన్నదాతలను తీవ్ర నష్టాల్లో పడేస్తున్నారు. ఓ వైపు ప్రకృతి పగబట్టి అన్నదాతలను ముంచుతుంటే మరోవైపు దొంగలు తామేమీ తక్కువ తినలేదంటూ పొలాల్లో పడి దొరికినకాడికి విద్యుత్ మోటార్లు,స్టాటర్లను దొంగలించి అందులోంచి రాగి వైరును అపహరిస్తున్నారు. దీంతో పంటలు సక్రమంగా పండక పెట్టిన పెట్టుబడులు రాక ఇబ్బందులు పడుతుంటే మోటార్ల చోరీ గోరు చుట్టు పై రొకలిపోటులగా మారింది. మండలంలోని కనుగుట్ట గ్రామానికి చెందిన ఇదాపు పోశెట్టీ పెద్దవాగు సమీపంలోని పొలంలో ఉన్న విద్యుత్ మోటారు గుర్తుతెలియని దుండగులు దొంగలించారు. అలాగే గ్రామానికి చెందిన బిరం భక్కన పొలంలో వ్యవసాయ మోటార్ కి ఉన్న విద్యుత్ వైరును దొంగళించారు. ఇలా ఒకవైపు ప్రకృతి వెంటాడుతుంటే మరోవైపు దొంగలు హల్చల్ చేస్తూ రైతులకు తీవ్ర నష్టం కలుగజేస్తున్నారు అని రైతులు తమ గోడును వినిపించారు.

# సామాజిక న్యాయ వ్యాసరచన పోటీలు



**చిట్యాల, ఫిబ్రవరి 20 (జనంసాక్షి) :** మండల కేంద్రంలోని సువిద్య డిగ్రీ కళాశాలలో ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం సందర్భంగా నెహ్రూ యువ కేంద్ర వరంగల్ వారి ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు . ఈ సందర్భంగా వ్యాసరచన పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల వారికి షీల్డ్స్, మెమోంటిలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కందికొండ రాజు ,అధ్యాపక బృందం,యువ కేంద్ర వరంగల్ ఎక్స్ వాలంటరీ గొల్లపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

## మీసేవా కేంద్రాలలో నిర్దేశించిన రుసుము

# కంటే అదనంగా తీసుకుంటే చర్యలు

- ఈడీఎం శ్రీకాంత్



**చిట్యాల,మొగుళ్ళపల్లి ఫిబ్రవరి 20 (జనంసాక్షి) :** మీసేవ కేంద్రాల సేవలకు నిర్దేశించిన రుసుము కంటే అదనంగా తీసుకుంటే చర్యలు తీసుకుంటామని ఈడిఎం శ్రీకాంత్ తెలిపారు. ఈ మేరకు గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి, చిట్యాల మండల కేంద్రాలలో మీ సేవ కేంద్రాలను ఈడిఎం శ్రీకాంత్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సేవల అందుబాటు, ప్రజలకు అందిస్తున్న సౌకర్యాలు తదితర అంశాలను పరిశీలించారు. అనంతరం ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలు ఏవైనా సమస్యలు మీసేవ కేంద్రాలలో ఎదుర్కొంటున్నట్లయితే సంబంధిత అధికారులను సంప్రదించాలని తెలిపారు .ప్రజలకు మెరుగైన సేవలందించడమే మీ సేవా కేంద్రాల కర్తవ్యం. మీ సేవా కేంద్రాల ద్వారా అందించు సేవలకు సంబంధించి ధరల పట్టిక ఏర్పాటు చేయాలని నిర్వహకులకు పలు సలహాలు సూచనలు చేశారు.

## రిపోర్టర్‌పై దాడి చేసిన

# వ్యక్తులను శిక్షించాలి



**నల్లబెల్లి, ఫిబ్రవరి 20 (జనంసాక్షి):** నర్సంపేట మండల కేంద్రంలో సూర్య తెలుగు దినపత్రిక రిపోర్టర్‌గా పనిచేస్తున్న దిడ్డి వికాస్ పై దాడి చేసిన వ్యక్తులను చట్టపరంగా కఠినంగా శిక్షించాలని నల్లబెల్లి పాత్రికేయులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం పాత్రికేయులు నల్ల బ్యాడ్జీలు ధరించి తహసిల్దార్ కార్యాలయంలో నిరసన వ్యక్తం చేశారు. దాడికి పాల్పడిన వ్యక్తులను కఠినంగా శిక్షించి పత్రిక విలువలను కాపాడాలని వారు కోరారు. అనంతరం తాసిల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బండారి భాస్కర్, మిట్టగడపల సాంబయ్య, ఎండి చాంద్ పాషా, పెసరి శ్రీనివాస్, సట్ల రమేష్ గౌడ్, జంగిలి రాజు, సామల వీరన్న, ముత్యాల రాజేందర్ గౌడ్, కొమ్ము రాజు, సురేష్, రాజ్ కుమార్ గౌడ్, నాగరాజు, చారి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ పరిధిలో

# కమిషనర్ పర్యటన



భూపాలపల్లి, ఫిబ్రవరి (జనం సాక్షి): మున్సిపల్ కమిషనర్ బిర్రు శ్రీనివాస్ పురపాలక సంఘ పరిధిలో గల వార్డు నెంబర్ 10, 8లో జరుగుతున్నటువంటి శానిటేషన్ పనులను పరిశీలిస్తూ అట్టి వార్డులలో శానిటేషన్ సిబ్బందితో కలిసి కాలనీ యజమానులతో మాట్లాడుతూ రోజువారి చెత్త సేకరణ, రోడ్డులు శుభ్రంగా ఉంచడం, డ్రైనేజ్ క్లీనింగ్ గురించి అడిగి తెలుసుకున్నారు. ఒకవేళ వార్డులలో చెత్త సేకరణ పనులు డ్రైనేజ్ క్లీనింగ్ రానిచో వెంటనే తెలియపరచాలని ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ జి నవీన్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ ఎం దేవేందర్ వార్డు మున్సిపల్ జవన్ తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహా చట్టాలపై

# విద్యార్థినీలకు అవగాహన సదస్సు




**నల్లబెల్లి, ఫిబ్రవరి 20 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల, జూనియర్ కళాశాలలో షేర్ ఎన్జీవో ఆధ్వర్యంలో విద్యార్థినీలకు బాల్య వివాహ చట్టాలు, బాలల హక్కులపై గురువారం అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్, హనుమకొండ షేర్ ఎన్జీవో కోఆర్డినేటర్ తోట శిరీష మాట్లాడుతూ బాలలు ఎదుర్కొంటున్న సమస్యలలో ముఖ్యంగా బాల్యవివాహాలు, బాల కార్మికులు, బాలలపై లైంగిక వేధింపులు, బాలల అక్రమ రవాణా వంటి సమస్యలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. వీటికి సంబంధించిన చట్టాల గురించి బాలికలకు వివరించారు. బాలలు అన్ని రంగాలలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. హక్కులకు భంగం కలిగినప్పుడు బాలలకున్న చట్టాల ద్వారా రక్షణ పొందాలని తెలియజేశారు. బాలికలకు ఏమైనా సమస్యలు ఏర్పడితే వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ సెంటర్ 1098 కానీ, 100 లేదా షేర్ ఎన్జీవో వారికి గాని ఫోన్ ద్వారా సమాచారాన్ని అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్లబెల్లి ఎస్సై గోవర్ధన్, ఐసిపిఎస్ సుమన్, అంగన్వాడి సూపర్వైజర్ అరుణ, పాఠశాల స్పెషల్ ఆఫీసర్ సునీత, షేర్ ఎన్జీవో ప్రతినిధులు ప్రశాంతి, గాయత్రి, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీలు పాల్గొన్నారు.

# భాజాపా ఎమ్మెల్సీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలి

- రాష్ట్ర ఇంచార్జి సునీల్ బన్సల్



**నిర్మల్ బ్యూరో, ఫిబ్రవరి20,(జనంసాక్షి) :** ఈనెల27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాజాపా బలపరిచిన అభ్యర్థుల గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని భాజాపా రాష్ట్ర ఇంచార్జి, జాతీయ ప్రధాన కార్యదర్శి సునీల్ బన్సల్ పిలుపునిచ్చారు. గురువారం అదిలాబాద్ నిజామాబాద్ కరీంనగర్ మెదక్ జిల్లాల పట్టభద్రుల – టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్మల్ జిల్లా కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర సంఘటన మంత్రి చంద్రశేఖర్, బీజేఎల్పి నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డిలు హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి సమావేశాన్ని ప్రారంభించారు. అనంతరం రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల పై ఉమ్మడి జిల్లాల ప్రభారీలకు, కన్వీనర్ లకు దిశా నిర్దేశం చేసారు. అనంతరం ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసిన సునీల్ బన్సల్, చంద్రశేఖర్, కార్యక్రమానికి హాజరైన నాయకులు రామచంద్ర రెడ్డి, ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, ఎంపీ నగేష్, ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్యలను శాలువాతో సత్కరించి జ్ఞాపిక ను అందజేసారు. ఈ కార్యక్రమంలో. ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యేలు రామారావ్ పటేల్, పాల్వాయి హరీష్, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్సీలు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, రాంచంద్రారెడ్డి, జిల్లా అధ్యక్షులు, బీజేపీ నాయకులు ఇన్చార్జిలు, కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణాపై దృష్టి అరికకట్టండి

- మైనింగ్ ప్రిన్సిపాల్ సెక్రటరీ ఎన్ శ్రీధర్



**మహదేవపూర్,ఫిబ్రవరి 20 (జనంసాక్షి) :** మహాదేవపూర్ మండలంలోని ఇసుక రీచ్‌లో జరుగుతున్న ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు పటిష్టనిగా కొనసాగించాలని మైనింగ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎన్ శ్రీధర్ జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో గురువారం రోజున మహదేవపూర్ మండలంలోని బొమ్మపూర్.ఎలికేశ్వరం. అన్నారం. పల్గుల. పూసుకుపల్లి. మద్దుల్లపల్లి ఇసుక రీచులలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. 24/7 ఇసుక కోసం ఆన్లైన్లో సేవలను అందుబాటులోకి తెచ్చామని ఈ సేవల ద్వారా ప్రజలకు మరింత సులభంగా పారదర్శకంగా ఇసుక లభించేందుకు వీలు కలుగుతుందని ఇసుక రీచ్ లో ఇసుక తీయు కార్యకలాపాలను సమీక్షించడంతోపాటు ప్రతిరోజు ఎన్ని టన్నుల ఇసుక తీస్తున్నారని రవాణా జరుగుతుందని టిఎస్ఎండిసి మైనింగ్ అధికారులను అడిగి పరిశీలించారు. అదేవిధంగా ప్రజల అవసరాలకు అనుగుణంగా ఇసుక అందుబాటులో ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. 24/7 ఆన్లైన్ ప్రక్రియ ద్వారా ఇసుక కొరత లేకుండా బుకింగ్ చేయడానికి అవకాశం కల్పించాలని తెలిపారు ఆయా ఏరియాల్లో ఇసుక స్టాకు గోదావరిలో ఇసుక తీయు విధానాన్ని పరిశీలించి స్టాక్ పాయింట్ రీచ్లకు వచ్చు వాహనాలు లోడింగ్‌తో వేలు మార్గాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు ద్వారా పటిష్ట పర్యవేక్షణ చేయడానికి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం టిజిఎండిసి విసి హాండ్ ఎండి సుశీల్ కుమార్ కాటారం సబ్ కలెక్టర్ మాయాక్సింగ్. టీజీఎండిసి వివో రంగారెడ్డి మైనింగ్ ఏడి జయరాజ్ తాసిల్దార్ ప్రహ్లాద్ రాథోడ్ నయాబ్ తాసిల్దార్ కృష్ణ ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# మాకుల పెద్ద చెరువులో దొంగతనంగా చేపలు లూటీ

- ఆర్థికంగా నష్టపోయానని లబోదిబోమంటున్న బాధితుడు సుంకారి శ్రీకాంత్
- అధికారులే న్యాయం చేయాలని వేడుకున్నారు



**మరిపెడ ఫిబ్రవరి 20 (జనంసాక్షి) :** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని మా కుల పెద్ద చెరువులో చేపలను కూన్య తండా వాసులు మూడు నెలల నుండి దొంగతనంగా చేపలను పట్టుకుంటున్నారని మత్స్యకారుడు సుంకరి శ్రీకాంత్ మరిపెడ మున్సిపాలిటీ పెద్ద చెరువును లీజుకు తీసుకున్న బాధితుడు విలేకరులతో తన బాధను చెప్పుకున్నారు... రెండు సంవత్సరాలకు గాను పెద్ద చెరువు లీజుకు తీసుకొని సుమారుగా 10 లక్షల రూపాయలు అప్పుగా తెచ్చుకుని పెట్టుబడి పెట్టానన్నారు.. మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని కూన్య తండా గ్రామస్తులు చెరువు కాపలదారులు లేని సమయంలో రాత్రి పగలు తేడా లేకుండా కొందరు మూడు నెలల నుండి దొంగతనంగా చేపలు పట్టుకుంటున్నారని రెండు రోజుల క్రితం చెరువులో చేపలు పడుతున్న సమయంలో బానోత్ వెంకన్న,బానోత్ పండు ను పట్టుకోవడం జరిగిందన్నారు.కూన్య తండకు చెందిన మరో 10 మంది దొంగతనంగా చేపలు పడుతున్నారని పట్టుబడిన వారే వాళ్ల పేర్లను తెలియజేశారన్నారు. బాధితుడు చెరువులో చాపల పెంపకం కోసం బంగారం కుదువ పెట్టి,అధిక వడ్డీలకు అప్పులు తీసుకువచ్చి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నానన్నారు.చెరువులో చేపల దొంగతనం చేసిన వారిపై మరిపెడ పోలీస్ స్టేషన్ లో పిటిషన్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. పోలీస్ అధికారులు న్యాయం చేయవలసిందిగా బాధితుడు వేడుకున్నాడు..వారి వెంట మరిపెడ మండల ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షులు కొప్పెర శ్రీనివాస్,గుగులోత్ ప్రవీణ్ పాల్గొన్నారు.

# పుట్టినరోజు సందర్బంగా రక్తదాన శిబిరం ఏర్పాటు



**రామకృష్ణాపూర్ , ఫిబ్రవరి 20 (జనంసాక్షి):** తవక్కల్ విద్యసంస్థల అధినేత అబ్దుల్ అజీజ్ జన్మదినన్ని పురస్కరించుకొని రక్త హీనత, తల సేమియతో బాధపడుతున్న వ్యాధిగ్రస్తుల కోసం రామకృష్ణాపూర్ లోని తవక్కల్ పాఠశాలలో గురువారం మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. మంచిర్యాల రెడ్ క్రాస్ సొసైటీ వారి సహకారంతో అబ్దుల్ అజీజ్ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరంలో స్వచ్ఛందంగా 70 మందికి పైగా రక్త దానం చేయడం జరిగింది . ఈ సందర్భంగా పాఠశాల పిల్లలు ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమం అందర్నీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికి అబ్దుల్ అజీజ్,ప్రిన్సిపాల్ రామకృష్ణ , ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# అనాధ బాలికకు అండగా బిల్లా సుధీర్ రెడ్డి



**రాయపర్తి,ఫిబ్రవరి 20(జనంసాక్షి):** రాయపర్తి మండల కేంద్రానికి చెందిన దుబ్బరి రేణుక, గత కొంతకాలంగా దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలతో బాధపడుతూ,మరణించగా వారి భౌతికాయానికి నివాళులర్పించి,కుమార్తె అయిన రచనను పరామర్శించిన మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లి తండ్రి లేని రచనకు అండగా ఉంటానని అన్నారు.అత్తారింటికి పంపేఅంత వరకు అక్కున చేర్చుకుంటానని అన్నారు.పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి సంపూర్ణ సహాయ సహకారాలతో రచన దత్తత తీసుకుంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల యూత్ అధ్యక్షులు బొమ్మెర కళ్యాణ్ గౌడ్,మాజీ ఇల్లంద వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎండి నయీమ్,రాయపర్తి పట్టణ అధ్యక్షులు మచ్చ రమేష్,మాజీ ఎంపీటీసీ గుగులోత్ స్వప్న విజయ్ నాయక్,మండల నాయకులు గారే బిక్షపతి,ఎండి రఫీ, ఎస్కే రఫీ,మచ్చ సంతోష్ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తడి పొడి చెత్తను వేరుగా అందించడంపై అవగాహన కల్పించండి

- 56వ డివిజన్‌లో స్వచ్ఛ సర్వేక్షన్- 2024 అవగాహన కార్యక్రమం





**వరంగల్ ఎంజీఎం, ఫిబ్రవరి 20(జనంసాక్షి):** తడి పొడి చెత్తను వేరుగా అందించడంపై అవగాహన కల్పించాలని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు.స్వచ్ఛ సర్వేక్షన్ -2024 అవగాహన కార్యక్రమంలో భాగంగా 56వ డివిజన్ గోపాల్ పూర్‌లో తడి పొడి చెత్తను వేరు చేసి అందించడం సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిర్మూలన శానిటరీ సిబ్బందికి శిక్షణ తదితర అంశాల అవగాహన కోసం గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కమిషనర్ ముఖ్య అతిథిగా హాజరై సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సమగ్ర శానిటేషన్ నిర్వహణలో భాగంగా తడి పొడి చెత్తను అందజేయడం, సేకరించడం పై సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించి చైతన్యం కలిగించాలని తడి పొడి చెత్తను కలిపి అందించడం వల్ల కలిగే దుష్ప్రభావాలను ప్రజలకు తెలియజేయాలని, రిసోర్స్ పర్సన్‌లు వారి పరిధి లోగల నివాస గృహాల ప్రజలకు తడి చెత్త ద్వారా కంపోస్టు తయారీ విధానాన్ని వివరించి ప్రోత్సహించడం ద్వారా పరోక్షంగా డంప్ యార్డు లకు చేరే తడి చెత్త పరిమాణాన్ని తగ్గించ వచ్చునని కమిషనర్ అన్నారు.ఈ కార్యక్రమంలో సిఎంహెచ్ ఓ డా. రాజారెడ్డి, డిప్యూటీ కమిషనర్ రాజేశ్వర్, ఎంహెచ్ఓ డా. రాజేష్, టిఏంసి రమేష్ సూపర్వైజర్లు నరేందర్ భాస్కర్,వావ్ ప్రతినిధి పవన్ సానిటరీ, ఇన్స్పెక్టర్లు ఆర్పీలు,డి ఆర్‌సిసి సెంటర్ల సిబ్బంది, ఎస్ఎల్ఎఫ్,టిఎల్ఎఫ్,ఆర్ పిలు తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ కుటుంబం బీజేపీకి అమ్ముడుపోయిన కుటుంబం

- కాంగ్రెస్ నాయకులు పచ్చునూరి కర్ణాకర్



**భీమదేవరపల్లి,ఫిబ్రవరి19,(జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్రంలో గడిచిన 10 సంవత్సరాల కాలంలో టిఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ కుటుంబం ఇష్టం వచ్చినట్లు అవినీతికి పాల్పడ్డారు అని కాంగ్రెస్ పార్టీ నాయకులు పచ్చునూరి కర్ణాకర్ పేర్కొన్నారు.భీమదేవరపల్లి మండలం కేంద్రంలోని ఆయన గురువారం మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బిఆర్ఎస్ పార్టీ నుంచి ఒక్కరిని కూడా ఎమ్మెల్సీ అభ్యర్థిగా నియమించకుండా ఇవ్వాలా బిజెపి పార్టీకి అమ్ముడుపోయిన కేసీఆర్ కుటుంబం అని అన్నారు.ఎమ్మెల్సీ అభ్యర్థిగా గెలుపు కొరకై కెసిఆర్ బిజెపితో కలిసి బిజెపి ఎమ్మెల్సీ కైవాసం చేయుచుకుందామని తోడుదొంగలు ఒకటయ్యారని విమర్శించారు.టిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాల పాలనలో ఒక ఉద్యోగం కూడా ఇవ్వలేదు రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని మండిపడ్డారు.కరీంనగర్ జిల్లాలో ఉన్న పట్టబద్రులు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నిలబెట్టిన ఊట్కూరి నరేందర్ రెడ్డికి మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కంపాక్స్ పెన్నుల బహుకరణ



**గణపురం,(జనంసాక్షి):** మండలంలోని చెల్పూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వీరనేని రామ్ చరణ్ జ్ఞాపకార్థం గురువారం కంపాస్ బాక్సులు పెన్నులను 70 మంది 9,10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వీర నేని రణధీర్, వొద్దుల గణేష్, మొలుగురి సృజన్ తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు ప్రాంత సమస్యలపై పాలకుల నిర్లక్ష్యం విడనాడాలి

**◆ సమస్యల పై కరపత్రాన్ని విడుదల చేసిన వామపక్ష పార్టీల నాయకులు**



**తొర్రూరు టౌన్, ఫిబ్రవరి 20 (జనంసాక్షి) :**తొర్రూరు ప్రాంత సమస్యల పరిష్కారానికి పాలకులు నిర్లక్ష్యం విడనాడాలని దశల వారి ఆందోళనలో భాగంగా తొర్రూర్‌లో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద తొర్రూరు ప్రాంత సమస్యలపై కరపత్రాన్ని వామపక్ష పార్టీల నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు సిపిఐ ఎంఎల్ మాస్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి, సిపిఎం జిల్లా నాయకులు బొల్లం అశోక్, సిపిఐ మండల కార్యదర్శి బందు మహేందర్ లు మాట్లాడుతూ, తొర్రూరులో మంజూరైన 100 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలని, ఆస్పత్రి నిర్మాణాన్ని ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఉండాలని అన్నారు. తొర్రూరు ప్రధాన రహదారిపై డ్రైనేజీ నిర్మాణాన్ని పూర్తి చేస్తూ కరెంటు పోల్స్ తొలగించాలని రోడ్డు నుండి డ్రైనేజీ వరకు సిసి రోడ్డు నిర్మించాలని అన్నారు. మినీ ట్యాంక్ బండ్ పనులు జరగకపోవటం తో వాటి నిర్మాణానికి వచ్చిన నిధులు మురిగిపోతున్న ప్రభుత్వం స్పందించకపోవడం సరికాదన్నారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని చేపట్టి ఇల్లు లేని వారికి నివాసాన్ని కల్పించాలని అన్నారు. డివిజన్ కేంద్రమైన వివిధ ప్రభుత్వ కార్యాలయాలు ముఖ్యంగా ఎస్ టి ఓ, ఫైర్ స్టేషన్,ఇరిగేషన్ ఆఫీస్ తో పాటు మినీ స్టేడియం తదితర ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికన నిర్మాణాన్ని చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు రైతులకు అంతర్గత రోడ్ల నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని అన్నారు. పై డిమాండ్ల పరిష్కారం కోసం ఈనెల 22న తొర్రూర్ ఆర్డీవో ఆఫీస్ ముందు తొర్రూర్ ప్రాంత ప్రజా సమస్యల పోరాట వేదిక ఆధ్వర్యంలో జరుగు నిరసన కార్యక్రమాన్ని ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న, సిపిఎం తొర్రూర్ మండల కార్యదర్శి ఎండీ యాకుబ్, సిపిఐ తొర్రూర్ మండల నాయకులు గణపురం లక్ష్మణ్ , సిపిఐ మండల సహాయ కార్యదర్శి కిరణ్ , వీరన్న, జమ్మల శ్రీను, మార్క సాంబయ్య, తిమ్మిడి రవి, ధరావత్ యాకన్న, వెంకన్న, మహేందర్, మురళి, బాలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు కష్టపడి చదివితేనే ఉజ్వల భవిష్యత్తు



**గణపురం, ఫిబ్రవరి 20 (జనంసాక్షి)** :కష్టపడి చదివి పదవ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థులు కష్టపడి చదివితేనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం పే బ్యాక్ సొసైటీ నినాదంసందర్భంగా విద్యార్థులకు ప్యాడ్ లను గురువారం పంపిణీ చేశారు. ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో 50 మంది విద్యార్థులకు ప్యాడ్‌లు, పెన్నులు ఇతర సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తీర్ణత శాతం పెరగాలని అందుకు విద్యార్థులు కష్టపడి చదవాలని ఈ సందర్భంగా సూచించారు. పదో తరగతి పరీక్షల్లో ఎలాంటి ఒత్తిడి లేకుండా పరీక్షలు రాసెందుకు సన్నద్ధం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఆరు ముళ్ళ ఎల్లస్వామి బీసీ సంఘాల జిల్లా ఉపాధ్యక్షులు బత్తిని శంకర్ గౌడ్ దూడపాక దుర్గయ్య ఎమ్మార్పీఎస్ మాజీ అధ్యక్షులు దూడపాక శ్రీనివాస్ ఇంజపెల్లి రవికుమార్ బొల్లి రమేష్ ఉపాధ్యాయులు ఇన్చార్జి ప్రిన్సిపాల్ భరత్ కుమార్ శ్రీనివాస్ రాంబాబు షకీరా బేగం సరిత కుమారస్వామి సదానందం ముస్తాక్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నా సేవలు ప్రజలకే అంకితం

**◆ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామారపు శ్రీనివాస్**



**రాయపర్తి,ఫిబ్రవరి 20(జనంసాక్షి):**నా సేవలు ప్రజలకు అంకితం అని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామారావు శ్రీనివాస్ అన్నారు. రాయపర్తి మండలం కొండూరు గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రామారపు శ్రీనివాస్ మాట్లాడుతూ 2020 సంవత్సరంలో నాపై పెట్టిన అక్రమ కేసు వలన నేను అనుకున్న లక్ష్యాన్ని చేరుకోలేక పోయానని అన్నారు. వరంగల్ జిల్లా న్యాయస్థానం నాపై పెట్టిన కేసు తప్పుడు కేసు అని నిర్ధారణ చేసిందని తెలిపారు. ప్రతి ఒక్క పౌరుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాన్ని అవలంబిస్తూ ముందుకు సాగాలని ఆయన కోరారు. ప్రశ్నించే గొంతులను ఎవరు ఆపలేరని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# డబ్ల్యూడిసి నిదుల నుంచి మా వివోకు రుణం ఇవ్వండి

**◆ సంతోషిమాత వివో మండల సమాఖ్యకు వినతి**



**మల్లూర్, ఫిబ్రవరి20 (జనంసాక్షి)** :పేదరికాన్ని రూపుమాపడానికి కేంద్ర ప్రభుత్వం స్వయం సహాయక సంఘాల అభివృద్ధి కోసం 2023 ఆర్థిక సంవత్సరంలో వడ్డీలేని రుణాలు ఇవ్వడానికి మంజూరు చేసిన డబ్ల్యూడిసి రూ. 1 79 కోట్ల నిధుల నుంచి మా వివోకు రుణం ఇవ్వాలని మండలంలోని గాదంపల్లి గ్రామానికి చెందిన సంతోషిమాత వివో సంబంధించిన మహిళలు మండల సమాఖ్య అధికారులకు విజ్ఞప్తి చేశారు. గురువారం గ్రామంలో సమావేశం ఏర్పాటు చేసుకొని మాట్లాడారు పెద్దతూండ్ల గ్రామానికి రూ.54 లక్షలు మంజూరు చేసిన నేపథ్యంలో డబ్ల్యూడిసి నిధులు ఎస్సి,ఎస్టీ సంఘాలకు మాత్రమే రుణాలు ఇస్తామని తెలిపిన మండల ఎపిఎం,ఎంఎస్ఏ,మండల సమాఖ్య అధ్యక్షురాలు కిషన్ రావు పల్లి ఆమ్లెట్ గ్రామంలో బిసిలకు సైతం రూ.15 లక్షలు రుణం ఇవ్వడం జరిగింది, కావున తమది కూడా ఆమ్లెట్ గ్రామం కాబట్టి రూ.54 లక్షల నుంచి తమ వివోకు కూడా రూ.20 లక్షల రుణం ఇవ్వాలని కోరారు. లేదంటే జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకపోతామని తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి





**మంగపేట, ఫిబ్రవరి 20(జనంసాక్షి)** :మండలంలోని బోర్ నర్సాపూర్ గ్రామ శివారులో బుధవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో చెరుపల్లి ( కొత్తపేట) గ్రామానికి చెందిన గుండారపు శివ కుమార్ (19) మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం చెరుపల్లి గ్రామానికి చెందిన బంటు భానుచందర్, గుండారపు శివ కుమార్, పొదుమూరుకు చెందిన బెత సాయికుమార్ లు ముగ్గురు కలసి ద్విచక్ర వాహనంపై మంగపేట వైపుకు వస్తున్న క్రమంలో తమకు ముందు వున్న ఆర్టీసీ బస్సును దాటే క్రమంలో మణుగూరు వైపుకు వెళుతున్నటువంటి కారును ఎదురుగా ఢీకొట్టడంతో ముగ్గురు యువకులు తీవ్ర గాయాల పాలయ్యారు. వెంటనే వారిని 108 వాహనంలో ఎటురునాగారం సామాజిక ఆసుపత్రికి తరలించగా యువకుల పరిస్థితి విషమంగా ఉండడంతో అక్కడి నుండి వెంటనే వరంగల్ ఎంజీఎం కు తరలించారు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన గుండారపు శివకుమార్ చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. శివకుమార్ మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# గురుకుల కళాశాలలో నృత్యోత్సవం



**బోథ్, ఫిబ్రవరి 20(జనంసాక్షి) :**మండల కేంద్రంలోని గురుకుల కళాశాలలో గురువారం నిర్వహించిన నృత్యోత్సవం 2025 ఎంత ఉత్సాహంగా ఉల్లాసంగా సాగింది. ముందుగా బోథ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వేంకటేశ్వర్ రావు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సంప్రదాయ నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. పలు రాష్ట్రాల సాంప్రదాయ నృత్యాలను విద్యార్థులు మనోహరంగా ప్రదర్శించి జాతీయ సమైక్యతను చాటారు. విద్యార్థుల నృత్యాలు చూసి అందరు కేరింతలు కొట్టారు. ఎంతో సందేశాత్మకంగా నృత్య ప్రదర్శనలు కొనసాగాయి. కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్ ఎస్ఐ ప్రవీణ్ కళాశాల ప్రిన్సిపల్ సంగీత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పేదల పక్షాన నిరంతరం పోరాటం చేసేదే కమ్యూనిస్టు పార్టీ




**రామకృష్ణాపూర్,(జనంసాక్షి):** పేదల పక్షాన నిరంతరం పోరాటమే చేసేదే ఒక్క కమ్యూనిస్టు పార్టీ అని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కలవేన శంకర్, జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ అన్నారు. కమ్యూనిస్టు పార్టీ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా క్యాతనపల్లి పార్టీ కార్యాలయంలో మిట్టపల్లి పౌల్ అధ్యక్షతన చెన్నూరు నియోజకవర్గ జనరల్ బాడి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ తొలి మలి దశ ఉద్యమాల్లో పాల్గొని, రాష్ట్ర సాధనలో కీలక పాత్రను కమ్యూనిస్టు పోషించన్నారు. ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన అన్ని హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. దున్నేవాడిదే భూమి అన్న నినాదంతో పార్టీ ఆవిర్భవించిందని, బడుగు బలహీనవర్గాలకు కోసం ఉద్భవించిన ఈ పార్టీకి నేటి తరం యువత ఆకర్షితులు కావడం సంతోషధాయకమన్నారు. కార్మిక హక్కుల కొరకు చేసిన కృషిని తెలుపుతూ రాబోయే రోజుల్లో కార్మికుల హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాలపై తిరగబడే సమయం వాటిల్లిందన్నారు. వచ్చే ఎన్నికల్లో బలమైన అన్ని చోట్ల పోటీకి సిద్ధంగా ఉండాలని నాయకులకు పిలుపునిచ్చారు. అలాగే మండల, పట్టణ స్థాయిలో క్షేత్ర స్థాయిలో పరిశీలన చేయాలని నాయకులను ఆదేశించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రేగుంట చంద్రశేఖర్, పట్టణ కార్యదర్శి మిట్టపల్లి ఫౌల్, ఉపాధ్యక్షులు ఇప్పకాయాల లింగయ్య, గాజుల మణెమ్మ, కమల, శారద పాల్గొన్నారు.

# బిఎంఎస్ ఆధ్వర్యంలో నూతన జియంకు సన్మానం




**నస్పూర్, ఫిబ్రవరి 20, (జనంసాక్షి):** శ్రీరాంపూర్ ఏరియాలోని జనరల్ మేనేజర్ కార్యాలయంలో గురువారం బిఎంఎస్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ నాతాడి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీరాంపూర్ బ్రాంచ్ బిఎంఎస్ నాయకులు నూతన జిఎంగా బాధ్యతలు చేపట్టిన ఎం శ్రీనివాస్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. అనంతరం ఏరియాలోని పలు సమస్యలపై జిఎంతో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఏరియా నాయకులు రాగం రాజేందర్, గూడ శ్రీకాంత్, తిరుపతి,గొల్ల మహేందర్,కుంట రాజు,కుమ్మరి చంద్రశేఖర్,బుర్ర అరుణ్ గౌడ్,బుక్య కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# నలుగురు విద్యుత్ మోటార్ల దొంగల అరెస్ట్

◆ వివరాలు వెల్లడించిన సీఐ సాయి రమణ



**ఖానాపురం, ఫిబ్రవరి 20 (జనంసాక్షి) :** ఖానాపురం మండలం అశోక్ నగర్ పర్షనాయక్ తండా మధ్య పొలాలలో వ్యవసాయ బావి పై ఉన్న విద్యుత్ మోటర్లను దొంగలించిన కేసులో నలుగురిని అరెస్ట్ చేసినట్లు దుగ్గొండి సీఐ సాయి రమణ తెలిపారు. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సిఐ సాయి రమణ ఎస్సై రఘుపతి దొంగతనానికి సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఖానాపురం పోలీసుల ఆధ్వర్యంలో గత నాలుగు రోజుల నుండి కేసుకు సంబంధించిన వివరాలు సేకరించి దొంగలను అరెస్టు చేసినట్లు వారు వివరించారు. దొంగలు ఎనిమిది మోటర్లు దొంగలించగా నలుగురిని అరెస్ట్ చేసి వారి నుండి మోటార్లను,హీరో హెూండా షైన్ బండిని స్వాధీన పరుసుకున్నట్లు సీఐ సాయిరామణ వెల్లడించారు. ఈ నెల 12వ తారీకు నుండి ఈరోజు వరకు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా నిందితులు జన్ను రమేష్, దారావత్ మల్లు, దారావత్ రామ్ సింగ్ ఆకారపు నవీన్, చిలకమ్మ నగర్ తండాలో విజేందర్ అనే యజమాని హైదరాబాదు వెళ్ళగా బతకడానికి అతని ఇల్లుని అడ్డాగా చేసుకొని అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. వీరి వద్ద నుండి కటింగ్ ప్లేయర్ టెస్టర్ యాక్స బ్లేడ్ తొమ్మిది మోటర్లు ఒక హీరో హెూండా షైన్ స్వాధీన పరుచుకున్నట్లు తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సిఐ సాయి రమణ ఎస్సై సిహెచ్ రఘుపతి సంతోష్ సుమన్, లింగమూర్తి ప్రదీప్, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధికి కృషి

**బోథ్, ఫిబ్రవరి 20(జనంసాక్షి) :** బోథ్ నియోజకవర్గ కేంద్రాన్ని అన్ని విధాల అభివృద్ధికి కృషి చేస్తానని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆడే గజేందర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని సాయి నగర్ కాలనిలో నూతనంగా నిర్మించిన హనుమాన్ ఆలయ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొని పూజలు చేశారు. అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలను అభివృద్ధి చేస్తుందన్నారు. ఇటీవలే నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజులైనట్లు తెలిపారు. అలాగే సొసైటీ డైరెక్టర్ చట్ల ఉమేష్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో నాయకులు కుర్మే మహేందర్,భోజాన్న,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



**మరిపెడ, ఫిబ్రవరి 20 (జనంసాక్షి) :** మరిపెడ మండలం ఎంపీపీ ఎస్ ఎల్లంపేట ప్రాథమిక పాఠశాలలో ఈరోజు గురువారం రోజున స్వపరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకు న్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులే ఉపాధ్యాయులు అయి తమ తోటి పిల్లలకు పాఠాలు బోధించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుగులోతు. వెంకన్న, బి.విజయ్ కిరణ్, ఎం.లలిత,ఎం.శోభ ,పి.ప్రసాద్, డి.లలిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్లిన ప్రధానోపాధ్యాయురాలు సబిహా

◆ ఎంపీపీయస్ పాప్కపూర్ పాఠశాలలో ఘన సన్మానం





**ఏటూరునాగారం, ఫిబ్రవరి 20(జనంసాక్షి) :** ఎంపీపీఎస్ పప్కాపూర్ పాఠశాల యందు బదిలీపై వెళ్లిన పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సబిహాకి ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి కె మల్లయ్య హాజరైనారు. ఈ కార్యక్రమనకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సింగరావు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. గ్రామ అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ వివో కుమారి, సమ్మక్క, ఫారూఖ్ సాధత్ అలి, రాజ్ కుమార్, రామ్ చందర్, సబితా, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బదిలీపై వెళ్తున్న సబిహా విద్యార్థులకు బ్యాగులను ప్రధానం చేయడం జరిగింది. విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ టీచర్ సబిహా ఈ పాఠశాలకు వచ్చినప్పటి నుంచి విద్యార్థులను తీర్చిదిద్దడానికి ఎంతో కృషి చేశారని, తను ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. మండల విద్యాధికారి మాట్లాడుతూ, ఉపాధ్యాయులకు బదిలీలు సహజమే కానీ ఆ సమయంలో మనం పాఠశాలలో ఏ విధంగా పనిచేశాము అనేది ముఖ్యం అని, టీచర్ సబీహ అటు విద్యార్థుల తల్లిదండ్రుల, విద్యార్థుల మనసులు గెలుచుకోవడమే గాక అదే సమయంలో తన సహచర ఉపాధ్యాయులకు కూడా ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. అదేవిధంగా పాఠశాల సమస్య ఏది ఉన్న నా దృష్టికి తీసుకువచ్చేవారని నేను నా శక్తి మేరకు 100% పరిష్కారమయ్యే విధంగా కృషి చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు విద్యార్థులు తల్లిదండ్రులు అందరూ పాల్గొన్నారు.

# చెరువులో ఓసి మట్టిని తొలగించాలనీ మందమర్రి

## జిఎంకి వినతి పత్రం అందజేత



**రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 20(జనంసాక్షి):** మందమర్రి ఏరియా రామకృష్ణాపూర్ అమరవాది చెరువులో ఓసి మట్టి తొలగించాలని గురువారం మందమర్రి జిఎం దేవేందర్ ని మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు నూనె శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి రవీంద్రబాబు, అమరవాది గ్రామ రైతులు కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్కేపీ ఓసి ఏర్పడినప్పటి నుండి చెరువులోనికి మట్టి చేరి చెరువు లోతు తగ్గినదనీ, చేపలు పెరుగక చేపలు పట్టే సమయంలో నడుం పైభాగం వరకు మట్టిలో అడుగు వేస్తే మళ్లీ అడుగు వేయలేక పోతున్నామన్నారు. అలాగే పొలాల్లో తూము నుండి ఓసి మట్టి వెళ్లి పొలాల్లో పేరుకుపోయి పంటలు వేసే పరిస్థితులు లేవు, కాబట్టి ఓసి నీరు లోపలికి రాకుండా చెరువు పూడిక తీయాలని జిఎంకి వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. జిఎం సానుకూలంగా స్పందించి త్వరలో చెరువులోని మట్టిని తొలగిస్తామని చెరువుకు పూర్వ వైభవం వచ్చేలా చేయిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం వైస్ ప్రెసిడెంట్ వేణుగోపాల్, ఉప్పలయ్య, గ్రామ రైతులు గట్టయ్య, కుమార్, వెంకటేష్, సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

# బిజెపి బీఆర్ఎస్ పార్టీలు రెండూ ఒక్కటే

◆ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించాలి ◆ పార్టీ శ్రేణులకు మంత్రి సీతక్క పిలుపు



**ఖానాపూర్, ఫిబ్రవరి 20 (జనంసాక్షి) :** గత దశాబ్ద కాలంగా కేంద్రం, రాష్ట్రం లో ఏకకాలంలో అధికారంలో ఉన్న బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు రెండు ఒక్కటేనని, గడచిన దశాబ్ద కాలంలో చేసిన అభివృద్ధి ఏమీ లేదని మంత్రి సీతక్క ఆరోపించారు. గురువారం జన్నారం మండల కేంద్రంలో నిర్వహించిన పట్టభద్రులు, పార్టీ శ్రేణుల సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా హాజరై ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్తో కలిసి మాటాడారు. కులం, మతం పేరుతో కేంద్రంలో ఉన్న బిజెపి ప్రజలను రెచ్చగొడుతూ పాలన సాగిస్తే, మరోపక్క రాష్ట్రంలో బిఆర్ఎస్ పాలన ధనిక రాష్ట్రంగా ఉన్న రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపు కోసం పార్టీ శ్రేణులు కంకణ బద్ధులై పని చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంగా ఉంటూ ఎమ్మెల్సీగా బరిలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై ఉందని అన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించుకుంటే ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈనెల 27న జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బిఆర్ఎస్, బిజెపి పార్టీల విధానాలను, నిరుద్యోగులకు చేసిన అన్యాయాలను వివరిస్తూ నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసే విధంగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ పార్లమెంట్ ఇన్చార్జి అత్రం సుగుణ, కేంద్ర మాజీ మంత్రి వేణుగోపాల చారి, జిసిసి చైర్మన్ తిరుపతి, గ్రంథాలయ చైర్మన్ రియాద్ లతోపాటు స్థానిక పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# బాలికలు అన్ని రంగాల్లో ముందుండాలి

◆ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ రూరల్, ఫిబ్రవరి20,(జనంసాక్షి) :** బాలికలు అన్నిరంగాల్లో ముందుండాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. గురువారం కేజీబీవీ లక్ష్మణచందా పాఠశాలలో జిల్లా విద్యా శాఖ సహకారంతో ధర్మ సేవ చారిటబుల్ ట్రస్ట్ ధీర పౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్ష ణా కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి విద్యార్థిని కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థాయిలో నిలవాలని ఆకాంక్షించారు. విద్యార్థులను అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి బాలశక్తి నూతన ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించి, జిల్లాలోని 57 ప్రభుత్వ సంక్షేమ వసతి గృహ పాఠశాలల్లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. బాలశక్తి కార్యక్రమం ద్వారా ఆర్థిక అక్షరాస్యత, ఆరోగ్యం, నైపుణ్యాల పెంపు, క్షేత్ర పర్యటనలు వంటి అంశాలపై విద్యార్థినులకు పూర్తి అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. బాలశక్తి కార్యక్రమాన్ని మరింత పటిష్టం చేయడానికి, అదనంగా ధర్మ సేవ ధీర ఫౌండేషన్ ఆధ్వర్యంలో సారధ్యంలో ధ్యానం, యోగ, నైతిక విలువలతో కూడిన విద్య, ఆటలు, మార్షల్ ఆర్ట్స్ వంటివి జోడిస్తూ, విద్యార్థులను అన్ని అంశాల్లో పరిపుష్టం చేయడం జరుగుతుందని అన్నారు. ఆడపిల్లలు అన్ని రంగాల్లో ముందుండాలని, ప్రతీ విద్యార్థిని ఉద్యోగం సాధించాకనే, తమ పెళ్లి గురించి ఆలోచించాలని, ఆలోచిస్తామని విద్యార్థినులు అందరిచేత ప్రతిజ్ఞ తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి పి.రామారావు, ధర్మసేవ చారిటబుల్ ట్రస్ట్ ధీర పౌండేషన్ ప్రతినిధి నిశాంత్ రెడ్డి, తహసీల్దార్ జానకి, ఎంపిడిఓ రాధా, విద్యాశాఖ అధికారులు పద్మ, యన్ ప్రవీణ్ కుమార్, వినోద్ కుమార్, కేజీబీవీ ప్రత్యేక అధికారిణి నవిత, ప్రత్యేక అధికారినులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సమత డిగ్రీ కళాశాలలో సామాజిక న్యాయ దినోత్సవం

**తొరూరు టౌన్, ఫిబ్రవరి 20 (జనంసాక్షి) :** లింగ సమానత్వం, స్వదేశీ ప్రజలు మరియు వలసదారుల హక్కులను ప్రోత్సహించడానికి ఫిబ్రవరి 20న ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఈ కార్యక్రమంలో భాగంగా సమత డిగ్రీ కళాశాల తొర్రూరు నందు ఎన్ఎస్ఎస్ యూనిట్ ,నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో సామాజిక న్యాయ దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులకు వ్యాసరచన ,క్విజ్ కాంపిటీషన్ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రతిభ కనపరచడం జరిగింది. ప్రథమ బహుమతి ఎండి తస్లీమా , ద్వితీయ బహుమతి లక్ష్మీ ప్రవళిక , హృదయ బహుమతి నర్మద గెలుపొందడం జరిగింది .సమత డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వడపల్లి వెంకన్న ముఖ్యఅతిథిగా పాల్గొని బహుమతులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆధ్యాపక బృందం, ఎన్ఎస్ ఎస్ ప్రోగ్రామింగ్ ఆఫీసర్ రామకృష్ణ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు .

# రైతులపై దాడి చేయడం సరికాదు

- ఫారెస్ట్ అధికారులకు ఎమ్మెల్యే వార్నింగ్



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** ఆజంనగర్‌లో పోడు రైతులపై దాడి చేయడం సరికాదని ఫారెస్ట్ అధికారులకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు వార్నింగ్ ఇచ్చారు.జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆజంనగర్ గ్రామంలో ఫారెస్ట్ అధికారులు రైతులపై చేసిన దాడిని ఖండించారు. గత 40 ఏళ్లుగా సాగుచేసుకుంటున్న భూములపై ఫారెస్ట్ అధికారుల దౌర్జన్యం ఏంటని ప్రశ్నించారు. ఆజంనగర్‌లో 150 మంది ఫారెస్ట్ అధికారులు, సిబ్బంది కలిసి 50 మంది రైతులను విచక్షణారహితంగా కొట్టి, స్పృహ తప్పిపోయేలా చేసిన బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ నిర్ణయాలకు వ్యతిరేకంగా పనిచేస్తూ, ప్రభుత్వానికి చెడ్డ పేరు వచ్చేలా వ్యవహరిస్తున్న భూపాలపల్లి డిఎఫ్ఓ తీరు మార్చుకోవాలని, రైతుల కొరకు పనిచేయాలని, ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, అధికారులు ఉన్నది ప్రజల కోసమేనని తేల్చిచెప్పారు. అదేవిధంగా ప్రశాంతంగా ఉన్న భూపాలపల్లిలో హత్యా రాజకీయాలు చేస్తే ఊరుకునేది లేదని రాజలింగమూర్తి హత్య నుద్దేశించి అన్నారు.15వ వార్డు కౌన్సిలర్ భర్త రాజలింగమూర్తిపై దాడి వెనుక దోషులు ఎంతటివారైనా శిక్షించాలని, ఈ దాడిపై పోలీసులు సమగ్ర విచారణ చేయాలని కోరారు. త్వరగా దోషులను గుర్తించి శిక్షపడేలా చూడాలని చెప్పారు.ఏవైనా సమస్యలు ఉంటే చట్టపరంగా పరిష్కరించుకోవడానికి అనేకమార్గాలు ఉన్నాయని, ఇలా హత్యలు చేయడం సమస్యకు పరిష్కారం కాదని హితవు పలికారు. విచారణలో పూర్తి వాస్తవాలు బయటకు రాకపోతే ప్రభుత్వం నుండి సిబిసిఐడితో విచారణ చేయిస్తామని ఈ సందర్భంగా ఆయన అన్నారు.

# ఇద్దరు దొంగలను అరెస్టు చేసిన మడికొండ పోలీసులు



**వరంగల్ ఈస్ట్, ఫిబ్రవరి 20 (జనంసాక్షి) :**మడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న అయోధ్య పురం రైల్వే గేట్ వద్ద మడికొండ పోలీసులు గురువారం వాహన తనిఖీలు చేస్తుండగా ఇద్దరు యువకులు అనుమానస్పదంగా సంచరించడం గమనించి వారిని పట్టుకోవడానికి ప్రయత్నించగా వారిని వివరాలు అడగడంతో పొంతనలేని సమాధానాలు చెప్పడం గమనించి వారిని సెర్చ్ చేయగా ఇద్దరి వద్ద రెండు కవర్ లు గుర్తించి అందులో ఏమి ఉంది అని అడుగగా వారు బంగారం ఉంది అని చెప్పడంతో వెంటనే వారిని అదుపులోకి తీసుకొని ఇద్దరు పంచుల సహాయంతో పంచనామా నిర్వహించగా వారి వద్ద బంగారం లభించింది. ఇది ఎక్కడిది అని వారిని ప్రశ్నించగా ఈ నెల 12/02/2025 వరోజున రాజీవ్ గృహ కల్ప, ఇందిరమ్మ కాలనీ, కడిపికొండ నందు నివాసం ఉంటున్నా కోట శ్రీనివాస్ ఇంట్లో నుండి దొంగిలించ్చాము అని చెప్పడంతో వెంటనే పంచులను తూకం వేసే వ్యక్తిని పిలిచి దానిని తూకం వేయగా సుమారు 240గ్రాములు ఉంది. వీటి విలువ సుమారు 17 లక్షల రూపాయలు ఉంటుంది. నిందితుల వద్ద 8700/- రూపాయలు నగదును స్వాదినం చేసుకోవడమైనది.నేరస్థుల వివరాలు తెలుసుకోగా వారి పేర్లు బానోత్ ఉదయ్ మరియు బిక్రు ప్రణీత్ అని తెలిపినారు.దొంగలను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన ఖాజీపేట ఏసిపి తిరుమల్‌ని మడికొండ ఇన్స్పెక్టర్ కిషన్‌ని, ఖాజీపేట ఇన్స్పెక్టర్ సుధాకర్ రెడ్డి గారిని, ధర్మసాగర్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ ని, కమలాపూర్ ఇన్స్పెక్టర్ హరికృష్ణ ని మరియు వంగర సబ్ -ఇన్స్పెక్టర్ దివ్య గారిని, మడికొండ సబ్-ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్, హెడ్ కాన్స్టేబుల్ రామ్ చందర్, హెడ్ కాన్స్టేబుల్ రామనాథం, కాన్స్టేబుల్ రాకేష్ మరియు నాగరాజు మరియు ఇతర సిబ్బంది అందరిని సెంట్రల్ జోన్ డిసిపి షైక్ సలీమా వరంగల్ కమీషనర్ గౌరవనీయు లైన పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝ అభినందించారు.

# ప్రజలు ఉచిత వైద్య సేవలు వినియోగించుకోవాలి



**వరంగల్ ఎంజీఎం, ఫిబ్రవరి 20(జనంసాక్షి):** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాలతో కలెక్టర్ మరియు జిల్లా మెజిస్ట్రేట్ వరంగల్ అనుమతితో వరంగల్ జిల్లాలో 30 సంవత్సరాల పైబడిన వారికి నేటి నుండి మార్చి 31వరకు సంక్రమిత,అసంక్రమిత వ్యాధులకు స్క్రీనింగ్ చేసి వ్యాధి నిర్ధారణ చేసిన తగు చికిత్సలు అందించాలని ఆదేశించినారు .నేడు హైపర్ టెన్షన్ కొరకు 3982 స్క్రీనింగ్ చేయగా 20 మందికి వ్యాధి నిర్ధారణ అయినట్లు, 3701 మందికి మదుమేహం కొరకు స్క్రీనింగ్ చేయగా 14 మందికి వ్యాధి నిర్ధారణ అయినట్లు తెలిపినారు. క్యాన్సర్ వ్యాధిగ్రస్తులకు కూడా పరీక్షలు నిర్వహిస్తున్నారు.ఈ ప్రక్రియ మార్చి 31వరకు జరుగునని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు తెలిపినారు. వరంగల్ జిల్లాలో 100 శాతం పూర్తి చేయడానికి ఆశా కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలు, పల్లె దావకాన వైద్యాధికారులు, పట్టణ దవాఖాన వైద్యాధికారులు, ప్రోగ్రాం ఆఫీసర్స్ ఈ కార్యక్రమంపై పర్యవేక్షణ చేస్తూ జిల్లాలో 30 సంవత్సరాల పైబడిన వారి అందరిని స్క్రీనింగ్ చేస్తున్నారు. కాబట్టి ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఉచితంగా పరీక్షలు చేసుకొని తగిన చికిత్సలు తీసుకోవాలని కోరినారు. ఎన్సిడి ప్రోగ్రాం అధికారి డాక్టర్ రవీందర్ మరియు ఎన్సిడి కోఆర్డినేటర్ ప్రకాష్ రెడ్డి ఈ కార్యక్రమం పర్యవేక్షిస్తున్నారు.

## జాన్సన్ నాయక్‌ని అభినందించిన
# మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్



**ఖానాపూర్ రూరల్ 20 ఫిబ్రవరి (జనంసాక్షి):** బీఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ ను నందినగర్ లోని వారి నివాసంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిసిన బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ ఈ సందర్భంగా నియోజకవర్గంలో పార్టీ స్థితిగతుల గురించి కేసీఆర్ కు జాన్సన్ నాయక్ వివరించారు. అనంతరం పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని నిత్యం ప్రజల్లో ఉంటూ వారి సాధక బాధలు సమస్యలు తెలుసుకుంటూ ముందుకు సాగుతున్న భూక్యా జాన్సన్ నాయక్ ను కేసీఆర్ అభినందించారు.ఇలాగే ఎల్లప్పుడూ ప్రజా సమస్యలపై పోరాడుతూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని కేసీఆర్ అన్నారు.

# వ్యవసాయ బావిలో క్రేన్ కూలి వ్యక్తి మృతి



**భీమదేవరపల్లి,ఫిబ్రవరి 20(జనంసాక్షి) :**వ్యవసాయ బావిలో పూడిక తీస్తున్న క్రమంలో క్రేన్ కూలి వ్యక్తి మృతి చెందారు.ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం భీమదేవరపల్లి మండలంలోని గట్ల నర్సింగాపూర్ గ్రామంలో గురువారం ఏడు మేకల సంపత్ వ్యవసాయ బావిలో పూడిక తీస్తూండగా ప్రమాదవశాత్తు క్రేన్ బావిలో పండి గండికోట ఎల్లయ్య (70) అక్కడికక్కడే మృతి చెందాడు అదే గ్రామానికి చెందిన వేల్పుల వెంకటయ్య పరిస్థితి విషమంగా ఉంది.సంఘటన స్థలానికి ములకనూరు ఎస్సై నంద్రు సాయిబాబు చేరుకొని స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# కెసిఆర్ కుటుంబం బీజేపీకి అమ్ముడుపోయిన కుటుంబం

- కాంగ్రెస్ నాయకులు పచ్చునూరి కర్ణాకర్



**భీమదేవరపల్లి,ఫిబ్రవరి 20(జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్రంలో గడిచిన 10 సంవత్సరాల కాలంలో టిఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో కెసఆర్ కుటుంబం ఇష్టం వచ్చినట్లు అవినీతికి పాల్పడ్డారు అని కాంగ్రెస్ పార్టీ నాయకులు పచ్చునూరి కర్ణాకర్ పేర్కొన్నారు. భీమదేవరపల్లి మండలం కేంద్రంలోని ఆయన గురువారం మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బిఅర్ఎస్ పార్టీ నుంచి ఒక్కరిని కూడా ఎమ్మెల్సీ అభ్యర్థిగా నియమించకుండా ఇవ్వాలా బిజెపి పార్టీకి అమ్ముడుపోయిన కేసీఆర్ కుటుంబం అని అన్నారు.ఎమ్మెల్సీ అభ్యర్థిగా గెలుపు కొరకై కెసిఆర్ బిజెపితో కలిసి బిజెపి ఎమ్మెల్సీ కైవాసం చేయుచుకుందామని తోడుదొంగలు ఒకటయ్యారని విమర్శించారు. టిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాల పాలనలో ఒక ఉద్యోగం కూడా ఇవ్వలేదు రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని మండిపడ్డారు. కరీంనగర్ జిల్లాలో ఉన్న పట్టుబద్రులు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నిలబెట్టిన ఊట్కూరి నరేందర్ రెడ్డికి మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# ఇంట్లో చెల్లని పైస ఊళ్ళో చెల్లుతుందా

- ప్రాంతేతరులను పారదోలుదాం
- బహుజనలకు బాసటగా ఉందాం



**చెన్నారావుపేట, ఫిబ్రవరి 20(జనంసాక్షి):** ఇంట్లో చెల్లని పైస ఊళ్ళో చెల్లుతుందా అని ప్రాంతేతరులను పారదోలుదాం బహుజనలకు బాసటగా ఉందామని మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు, పిఆర్టియు తెలంగాణ రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి పులి దేవేందర్ ముదిరాజ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.ఎక్కడైనా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు రాగానే అక్కడ వాలిపోయి నేను పోటీలో ఉంటాను అనే మనస్తత్వం ఉండే నాయకులు ఈ రోజుల్లో ఎక్కువ అయిపోయారన్నారు. ఆర్థికంగా లాభాపేక్ష కోసం భజనపరులు బయలుదేరారు జాగ్రత్త మిత్రులారా! అని సూచించారు.కొందరైతే నేనే రాజు నేనే మంత్రి అనే స్థాయిలో ప్రభుత్వ అండదండలు నాకే ఉన్నాయి అనుకుంటూ ప్రగల్భాలు పలుకుతూ అన్ని జీవోలను నేనే తీసుకొచ్చాను ప్రభుత్వం అండదండలు నాకే ఉన్నాయి అనే నాయకులు ఎక్కువైపోయారన్నారు.317, సిపిఎస్ లాంటి జీఓలను రద్దు చేస్తాం అనే హామీలు ఏమయ్యాయని అయినా ఇంట్లో చెల్లని పైసా బయట చెల్లుతుందా ఒకసారి ఆలోచించండి ఉపాధ్యాయ మిత్రులారా బహుజన వాదాన్ని బలపరచండి - బహుజన నాయకులను గెలిపించండి అని ఆయన కోరారు.

# అసత్య ఆరోపణలు మానుకోవాలి

- ఏబీకేఎంఎస్- బిఎంఎస్ కార్యదర్శి మాధవ్ నాయక్



**నస్పూర్, ఫిబ్రవరి 20, (జనంసాక్షి):**భారతదేశ బొగ్గు గనుల శాఖ ఇన్చార్జ్ కొత్త కాపు లక్ష్మారెడ్డిపై ఐఎన్టియుసి జనరల్ సెక్రెటరీ జనక్ ప్రసాద్ చేస్తున్న అసత్య ఆరోపణలు మానుకొని తక్షణమే క్షమాపణ చెప్పాలని ఏబీకేఎంఎస్- బిఎంఎస్ కార్యదర్శి మాధవ్ నాయక్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.జనక్ ప్రసాద్‌కి నిజంగా కార్మికుల పట్ల చిత్తశుద్ధి ఉంటే సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు హై పవర్ కమిటీ వేతనాలు ఇప్పించడంలో ఎందుకు విఫలమయ్యారని ప్రశ్నించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు దీరిన తర్వాత సింగరేణి సంస్థ ఆర్థికంగా రోజురోజుకు దిగజారుతోందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి సంస్థకు చెల్లించాల్సిన 35 వేల కోట్లు బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.

# వేసవి కాలానికి నీటి కొరత లేకుండా ఏర్పాట్లు



**భూపాలపల్లి , ఫిబ్రవరి 20 (జనంసాక్షి):** భూ పాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో నీటి సమ స్యలను దృష్టిలో ఉంచుకొని మున్సిపల్ కమి షనర్ ఎక్కడ నీటి సమస్య రాకుండా ఉం డాలని ప్రతి వార్డులో ఉన్నటువంటి చేతిపంపులు అదేవిధంగా సంబంధించిన వాటర్ ట్యాంక్స్, రిపేరు చేపిస్తూ వేసవి కాలానికి తాగునీరు కూ ఎలాంటి ఇబ్బంది ఏర్పడకుండా ప్రజలకు అందుబాటులో ఉండాలని దానికి సంబంధించిన చర్యలు తీసుకోవాలని అధికారులు ఆదేశిస్తూ ఎక్కడైనా ఏదైనా ప్రాబ్లం ఉంటే మా దృష్టికి తీసుకురావాలని కోరారు.